జనం కోసం - మన అక్షరం

# అక్షర వెలుగు

TELTEL02057

www.aksharavelugu.com

తెలుగు దిన పత్రిక

శని వారం
09.04.2022
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
సంపుటి - 01, సంచిక-46
పేజీలు - 4 వెల రూ. 5
aksharavelugudaily@gmail.com

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

## హోంగార్డుకు అనుకోని ఆనందం

**విధుల్లో నిబద్ధతకు అచ్చెరువొందిన చీఫ్ జస్టిస్**

**కారు ఆపి పుష్పగుచ్ఛంతో అభినందనలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** తన విధులను చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్న ఓ ట్రాఫిక్ హోంగార్డ్‌కు ఊహించని సత్కారం లభించింది. సాక్షాత్తూ తెలంగాణ హైకోర్టు చీఫ్ జస్టిస్ తన వాహనాన్ని ఆపి.. ఆ హోంగార్డుకు పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. ఈ ఊహించని సన్మాన కార్యక్రమం అబిడ్స్‌లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద శుక్రవారం ఉదయం ఆవిష్కృతమైంది. చీఫ్ జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ప్రతి రోజు తన అధికారిక నివాసం నుంచి హైకోర్టుకు అబిడ్స్ మీదుగా వెళ్తుంటారు. ఆ సమయంలో అబిడ్స్ లోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ట్రాఫిక్ హోంగార్డ్ అష్రఫ్ అలీ(5066, అబిడ్స్ పీఎస్) విధులు నిర్వర్తిస్తుంటాడు. అష్రఫ్ తన విధులను చిత్తశుద్ధితో నిర్వహించడాన్ని చీఫ్ జస్టిస్ ప్రతి రోజు గమనించే వారు. ఈ క్రమంలో అతని పనితీరు పట్ల ఆకర్షితులైన సీజే సతీశ్ చంద్ర శర్మ.. శుక్రవారం ఉదయం తన కాన్వాయ్‌ను బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద ఆపారు. హోంగార్డ్ అష్రఫ్ అలీకి పుష్పగుచ్ఛం అందించి, అభినందించారు. అష్రఫ్ అలీ పనితీరును మెచ్చుకుంటూ హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రశంసలు కురిపించారు.

# నిరసనల వెల్లువ

## ధాన్యం కొనేవరకు పోరు ఆగదు : టీఆర్ఎస్



- రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ నిరసన కార్యాక్రమాలు
- ఇండ్లపై నల్ల జెండాలు ఎగురేసిన మంత్రులు
- గ్రామాల్లో నిరసన ర్యాలీలతో హోరెత్తిన ఆందోళనలు

### బిజెపి నేతలు దమ్ముంటే ధాన్యం కొనిపించాలి

- బీజేపీ వాళ్లకు ప్రజలే బుద్ధ చెబుతారు
- నల్లజెండా ఎగురేసిన మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- కేంద్రం తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు

2వ





**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** యాసంగి ధాన్యం కొను గోలుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ వైఖరిపై జిల్లాలవ్యాప్తంగా రైతులతో కలిసి టీఆర్ఎస్ శ్రేణుల నిరసనలు కొనసాగుతున్నాయి. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి కేంద్రంపై టీఆర్ఎస్ పోరాటాన్ని ఉధృతం చేసింది. పల్లె, పట్టణం, ఊరు, వాడను ఏకం చేస్తూ తెలంగాణ ధాన్యాన్ని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేస్తూ పోరాటాలకు దిగింది. టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం పట్టణ, గ్రామాల్లో రైతులు, పార్టీ కార్యకర్తలు నల్లజెండాలతో నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ప్రధాని మోదీ దిష్టిబొమ్మలను దహనం చేస్తూ తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తున్నారు. కొన్ని చోట్ల రైతులు స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బైక్ ర్యాలీలు నిర్వహించారు. మోదీ దిష్టి బొమ్మలు దహనం చేస్తూ..

మిగతా 2వ

## కలుషిత నీటితో ప్రజలు ఆస్పత్రిపాలు

### 27కు చేరిన బాధితుల సంఖ్య



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** మాదాపూర్ గుట్టల బేగంపేట్ కలుషిత నీటి ఘటనలో అనారోగ్యానికి గురైన వారి సంఖ్య పెరుగుతోంది. కొండాపూర్ ఏరియా హాస్పిటల్ లో బాధితుల సంఖ్య 27కు చేరింది. కలుషిత నీరు తాగడంతో వాంతులు... విరేచనాలతో ... 18 మంది కొండాపూర్ ఏరియా హాస్పిటల్‌లో చేరారు. అయితే ఈరోజు మరో 9 మంది హాస్పిటల్ పాలయ్యారు. దీంతో బాధితుల సంఖ్య 27కు చేరింది. హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 27 మందిలో 13 మంది చిన్నారులు కాగా ముగ్గురు వృద్ధులు ఉన్నారు. మరోక గర్భిణీ కూడా అనారోగ్యంతో చికిత్స పొందుతోంది. వృద్ధులకు ఐసీయూలో ట్రీట్మెంట్ అందిస్తున్నారు. ఎవరికి ఎలాంటి ప్రాణ హానీ లేదని డాక్టర్లు తెలిపారు. మరోవైపు కలుషిత నీటిపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాదాపూర్ లోని గుట్టల బేగంపేట్‌లో నాలుగు రోజులుగా నీళ్లు మురికిగా రావడంతో అస్వస్థతకు గురై భీమయ్య అనే వ్యక్తి చనిపోయారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. కలుషిత నీళ్లపై ముందుగానే అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అయితే ఇక్కడ నీళ్లు కలుషితం కావడంలేదని వాటర్‌బోర్డు అధికారులు అంటున్నారు.

## గవర్నర్ల వ్యవస్థ అనవసరం

### సిపిఐ నేత నారాయణ వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** గవర్నర్ల వ్యవస్థపై సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలను ఇబ్బంది పెట్టడం, కేంద్రానికి అనుకూలంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వాలకు సహకరించడం అనే విధంగా గవర్నర్ల వ్యవస్థ మారిపోయిందన్నారు. మోదీకి వ్యతిరేకంగా కేసీఆర్ మాట్లాడుతున్నప్పటి నుంచి గవర్నర్ తమిళిసై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. రాజ్ భవన్ చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయని నారాయణ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా పెరిగిపోయిందని గవర్నర్.. అమిత్ షాకు ఫిర్యాదు చేసిన విషయాన్ని నారాయణ ప్రస్తావించారు. గుజరాత్‌లోని ముంద్రా పోర్టు నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు డ్రగ్స్ సరఫరా అవుతుంది. ఆఫ్ఘనిస్తాన్ నుంచి వస్తున్న డ్రగ్స్‌ను గుజరాత్ కేంద్రంగా దేశమంతా విస్తరిస్తున్నారు. అట్లాంటి రాష్ట్రం నుంచి ఎంపీగా ఉన్న అమిత్ షాకు ఫిర్యాదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం తనకు మర్యాద ఇవ్వట్లేదని గవర్నర్ మాట్లాడుతున్నారు. బీజేపీ నాయకురాలిగానే రాజ్‌భవన్‌లో ఆమె ప్రవర్తిస్తున్నారు. బీజేపీ పద్ధతుల్లోనే ఆమె వ్యవహరిస్తున్నారు. గవర్నర్ల వ్యవస్థే సరికానే కాదు. ఈ వ్యవస్థ ఉత్సవ విగ్రహం లాంటిందని నారాయణ విమర్శించారు.

## రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా పెరిగింది

- కెటిఆర్‌ను పక్కన పెట్టేందుకే గవర్నర్ ఇష్యూ
- గవర్నర్ తన అధికారాలను వినియోగించుకోవాలి
- మీడియాతో రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** గవర్నర్ ఢిల్లీ పర్యటనతో కీలక అంశాలు చర్చకు వచ్చాయని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. గవర్నర్ తక్షణమే తన అధికారాలను ఉపయోగించుకోవాలని సూచించారు. రాష్ట్ర విభజన చట్టం ద్వారా ఏ రాష్ట్ర గవర్నర్‌కు లేని అధికారాలు.. తెలంగాణ గవర్నర్‌కు ఉన్నాయని గుర్తుచేశారు. కుటుంబంలో ఉన్న సమస్యలను తప్పించుకునేందుకు.. కేసీఆర్ గవర్నర్‌ను సాకుగా చూపుతున్నారన్నారు. కేటీఆర్ తనను సీఎం చేయాలని కేసీఆర్‌పై ఒత్తిడి తెస్తున్నారని చెప్పారు. గవర్నర్‌తో సఖ్యత లేనప్పుడు కేటీఆర్‌ను సీఎం చేయడం కష్టమని..కేసీఆర్ కుటుంబ సభ్యులతో చెబుతున్నారన్నారు. కేసీఆర్ ఢిల్లీ వెళ్లి వైద్య చేయించుకుంటున్నారంటే.. తెలంగాణ లో వైద్యం పడకేసినట్లే కదా అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో కుక్కలు, పిల్లులు, ఎలుకలు పెత్తనం చెలాయిస్తున్నాయని ఎద్దేవా చేశారు. వర్సిటీల్లో ఖాళీలున్నాయని గవర్నర్ అఫీషియల్‌గా నివేదిక ఇచ్చిందని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాజ్‌భవన్‌లో ఉగాది

మిగతా 2వ

## ఎజిల్ గ్రూప్ కాంట్రాక్ట్ ఉద్యోగుల ఆందోళన

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఎజిల్ గ్రూప్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఆందోళనకు దిగారు. 4 నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదంటూ... సూపరింటెండెంట్ మెయిన్ బిల్డింగ్ ముందు నిరసన తెలిపారు. శానిటేషన్, సెక్యూరిటీ, పేషంట్ కేర్ డిపార్ట్ మెంట్స్ కు సంబంధించిన కాంట్రాక్టు ఉద్యోగులు ధర్నాలో పాల్గొన్నారు. 4 నెలలుగా జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలని ప్రశ్నిస్తున్నారు. వెంటనే పెండింగ్ జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## అన్నివర్గాలను మోసం చేస్తున్న కెసిఆర్

### పతనం తప్పదని హెచ్చరించిన ఈటెల



**ఆసిఫాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను ముఖ్యమంత్రి మోసం చేస్తున్నారని మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మండిపడ్డారు. పెన్షన్ల పేరుతో వృద్ధుల వితంతువులు, ఒంటరి మహిళల ఓట్లను దండుకొని అధికారం లోకి వచ్చిన తరువాత మహిళలను మోసం చేసిన ఘనుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. కొమురం భీం జిల్లాలో ఈటల పర్యటించారు. దేశంలో ఏ రాష్ట్రంలో వడ్ల సమస్య లేదు కానీ తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనడం లేదని, రైతులను మోసం చేస్తుందనిచేస్తున్న ఆరోపణల్లో అర్థం లేదన్నారు. కేంద్రం ధాన్యం కొనమని ఎక్కడయినా చెప్పిందా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత అధికారం చెలాయిస్తున్న కుటుంబం కేసీఆర్ కుటుంబం మాత్రమే అని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యేలను, మంత్రులను కేసీఆర్ పట్టించుకోడన్నారు. వాళ్ళు చెప్పిన సమస్యలను పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. ఏ

మిగతా 2వ

## బ్యాంకు మోసాలను అరికట్టే యత్నం

- ఎటిఎంల నుంచి కార్డు లేకుండా నగదు విత్‌డ్రా
- కార్డ్ స్కిమ్మింగ్, కార్డ్ క్లోనింగ్ లాంటి చర్యల నిరోధం
- ప్రస్తుత పరిస్థితుల్లో ధరల పెరుగుదల తప్పదు
- ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ వెల్లడి



**ముంబై, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** బ్యాంకు మోసాలను అరికట్టేందుకు రిజర్వ్ బ్యాంక్‌ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. కార్డు లేకుండానే ఏటీఎం నుంచి నగదును ఉపసంహరించుకునేలా.. అన్ని బ్యాంకులను అనుమతించాలని ప్రతిపాదించింది. ప్రస్తుతం కార్డు రహిత నగదు ఉపసంహరణ కొన్ని బ్యాంకుల్లోనే అందుబాటులో ఉంది. ఇకనుంచి అన్ని బ్యాంకుల్లో, ఏటీఎం నెట్‌వర్క్‌ల్లో ఈ సదుపాయాన్ని అందుబాటులోకి తేవాలని ఆర్బీఐ నిర్ణయించింది.ఈ నిర్ణయంతో సులభతర లావాదేవీలతో పాటు.. కార్డు లేకపోవడం వల్ల క్లోనింగ్, స్కిమ్మింగ్ వంటి మోసాలు తగ్గుతాయని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. దీని కోసం యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్‌ను ఉపయోగిస్తామని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఏటీఎం నెట్‌వర్క్‌లు, బ్యాంకులకు త్వరలోనే మార్గదర్శకాలు జారీచేయనున్నట్లు తెలిపారు. నాన్ బ్యాంకింగ్ ఆపరేటింగ్ యూనిట్స్‌లో కూడా భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్‌ను ప్రోత్సహించనున్నట్లు ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు. ఇందుకు అవసరమైన సవరణలు చేయనున్నట్లు చెప్పారు. డిజిటల్ పేమెంట్ మోడ్‌ను అభివృద్ధి చేయడంతో పాటు సైబర్ మోసాలు జరగకుండా చూడాలన్నారు. సైబర్ భద్రతపై త్వరలోనే మార్గదర్శకాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి సంబంధించిన ద్రవ్య పరపతి విధాన ప్రకటనను ఆయన

మిగతా 2వ

## శాయంపేట వద్ద ఘోరరోడ్డు ప్రమాదం

**కూలీల ఆటోను ఢీకోన్న లారీ..ముగ్గురు మృతి**

**ప్రమాద ఘటనపై మంత్రుల దిగ్భ్రాంతి**

2వ

## డ్రగ్స్ నిందితుల కస్టడీకి పోలీసుల వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** బంజారాహిల్స్ డ్రగ్స్ కేసులో నిందితుల కస్టడీ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది. అభిషేక్, అనిల్‌ను ఐదు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని బంజారాహిల్స్ పోలీసులు కోరారు. మరోవైపు నిందితులకు బెయిల్ మంజూరు చేయాలని బెయిల్ పిటిషన్ దాఖలైంది. తదుపరి విచారణ ఈ నెల 11కి న్యాయస్థానం వాయిదా వేసింది.

## యధాతథంగా ఆర్‌బిఐ పరపతి విధానం

**రెపోరేటును కూడా కొనసాగించాలని నిర్ణయం**

**ముంబయి, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** వరుసగా 11వ సారి కూడా రెపో రేటును యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బిఐ శుక్రవారం ప్రకటించింది. కాగా, రివర్స్ రెపో రేటును మాత్రం 40 బేసిస్ పాయింట్లు పెంచుతున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ పేర్కొన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరం తొలి ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆయన వెల్లడించారు. దీంతో రెపోరేటులో ఏ మాత్రం మార్పు చోటుచేసుకోదు. రెపోరేటు 4 శాతంగానే కొనసాగనుంది. ద్రవ్య లభ్యతను మెరుగుపరిచే ఉద్దేశంతో రివర్స్ రెపోరేటును పెంచడంతో.. 3.75 శాతంగా నిర్ణయించారు. కరోనా మొదలైన

మిగతా 2వ



## అనవసరంగా నోరు పారేసుకుంటున్న గవర్నర్

**20 నిముషాల ముందు చెబితే ప్రోటోకాల్ ఎలా సాధ్యం**

**ఆమె వక్రబుద్దిని మానాలన్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి**

**ఆదిలాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** రాష్ట్ర ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై వ్యాఖ్యలపై మంత్రులు, టీఆర్ఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. తాజాగా.. గవర్నర్ వ్యాఖ్యలపై దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గవర్నర్ బీజేపీ సభ్యురాలిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. గవర్నర్ పరిధి దాటి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ మేరకు ఇంద్రకరణ్ ఆదిలాబాద్ జిల్లాలో

మిగతా 2వ

## పాడి అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

**ఫుడ్ అండ్ డెయిరీ ఎగ్జిబిషన్ ప్రారంభంలో తలసాని**



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** పాడి పరిశ్రమరంగ అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పూర్తి స్థాయి సహకారం అందిస్తుందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పాడి పరిశ్రమ రంగాన్ని ప్రోత్సహించేలా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నగరం లోని హైటెక్స్‌లో నిర్వహించిన ఫుడ్ అండ్ డెయిరీ ఎగ్జిబిషన్‌ను మంత్రులు తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అవసరాలకు సరిపడ పాల ఉత్పత్తిని పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై అధ్యయనానికి అధికారులతో కమిటీ నియమించినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం తర్వాత అత్యధిక కుటుంబాలకు జీవనాధారంగా పాడి పరిశ్రమ రంగం ఉందన్నారు. ఇలాంటి ఎగ్జిబిషన్లు పాడి

మిగతా 2వ

## మంత్రి కెటిఆర్‌తో మేఘాలయ సిఎం సంగ్మా భేటీ



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** హైదరాబాద్ పర్యటనలో ఉన్న మేఘాలయ ముఖ్యమంత్రి కాన్రాడ్ సంగ్మా.. శుక్రవారం ఉదయం ప్రగతి భవన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌తో సీఎం సంగ్మా సమావేశమయ్యారు. వివిధ అంశాలపై కేటీఆర్, సంగ్మా చర్చించారు. సంగ్మా దంపతులను కేటీఆర్‌తో పాటు ఆయన సతీమణి శైలిమ శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

# సంపాదకీయం

## గవర్నర్ వ్యవస్థను తొలగించాల్సిందే !

తుమ్మితే ఊడే ముక్కు..కుక్క మూతిపిందెలు..ఈ వ్యాఖ్యలు దివంగత ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎంగా ఉన్నప్పుడు పదేపదే అనేవారు. ఆయనను రామ్‌లాల్ అనే గవర్నర్ బర్తరఫ్ చేశారు. ఎన్టీఆర్ పదవీచ్యుతితో దేశమంతా రాజకీయ ప్రకంపనలు చెలరేగాయి. ఎన్టీఆర్‌ను తిరిగి సిఎంగా చేయడంతో కథ సుఖాంతమయ్యింది. ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ ఆడిన నాటకంలో ఇదో భాగం. అప్పుడే గవర్నర్ వ్యవస్థపై చర్చ మొదలయ్యింది. గవర్నర్ వ్యవస్థను ఎత్తేయాలన్న పట్టుదలను ఎన్టీఆర్ ప్రకటించారు. దాని కోసం గట్టిగానే పోరాడారు. అలాగే శాసనమండలి కూడా ఆరోవేలు అన్న అభిప్రాయంతో దానిని పెరికి వేసారు. మండలి కూడా రాజకీయ పునరావాసం కోసం పనికి వచ్చేదే తప్ప తప్ప మరోటికాదన్న అభిప్రాయంతో ఎన్టీఆర్ ఉండేవారు. అందుకే పట్టుబట్టి మండలిని రద్దు చేయించారు. కానీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సిఎం అయ్యాక మళ్లీ దానికి ప్రాణప్రతిష్ఠ జరిగింది. గవర్నర్ వ్యవస్థ, మండలులు కూడా రాజకీయ పునరావస కేంద్రాలుగా మాత్రమే పనికి వస్తాయన్నది ఎన్టీఆర్ అభిప్రాయం. ఆయన అభిప్రాయమే కాదు.. నిజంకూడా. గవర్నర్ వ్యవస్థ, మండలి వ్యవస్థలు మనకు అసవరం లేని గుదిబండలు. వీటిని నిర్మూలించేలా చర్చించాలి. అలాగే ఎంపిటిసి, జడ్పిటిసిలు కూడా ఉత్త వేస్టు పదవులు. వీటినికూడా తొలగించుకోవాల్సిందే. వీటివల్ల ఖజానాలపై అదనపు భారం పడుతోంది. ఇక ప్రధానంగా గవర్నర్ వ్యవస్థ కేవలం కేంద్రానికి గూఢచర్యంగా మాత్రమే పనికి వస్తుందనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. గవర్నర్‌ను, దానికి అనుబంధంగా పెద్ద అధికార వ్యవస్థను ఏర్పాటు చేయడం ద్వారా ఖాజానాపై తీవ్రప్రభావం పడుతోంది. ఇటీవల గవర్నర్ వ్యవస్థ ఎలా ఉన్నా కాంగ్రెస్ హయాంలో రాష్ట్రప్రభుత్వాలను వేటువేయడానికి బాగా ఉపయోగించుకునే వారు. కేరళలో నంబూద్రిపాద్ ప్రభుత్వాన్ని కూలదోసింది మొదలు ఆయా రాష్ట్రాల్లో గవర్నర్ల ద్వారా రాష్ట్రాలను కూల్చే పనులను కాంగ్రెస్ నిరంతరంగా కొనసాగించింది. అందులో మన ఎపిలో ఎన్టీఆర్ పదవీచ్యుతి ఒకటి. అలాగే ఎన్టీఆర్‌ను బాబు కూడా గవర్నర్ కృష్ణకాంత్‌ను మేనేజ్ చేసి పదవీచ్యుతి చేసారు. ఇలా ఈ వ్యవస్థను దుర్వినియోగం చేసిన ఘటనలు అనేకానేకం. ఇటీవలి కాలంలో బిజెపి హయాంలో కూడా గవర్నర్లు పుల్లలు పెట్టే పనిలో పడ్డారు. బెంగాల్, కేరళ, తమిళనాడు, కర్నాటక తదితర రాష్ట్రాల్లో ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ క్రమంలోనే మనదేశంలో గవర్నర్ వ్యవస్థకి ప్రభుత్వానికి మధ్య అంతరం ఎప్పటినుంచో వుంటోంది. రాజ్యాంగ బద్ధమయిన పదవిని రాజకీయాలకు వాడుకుంటున్నారని, ప్రభుత్వాలను సరిగా పనిచేయకుండా అడ్డుకుంటున్నారనే విమర్శలు ఏనాటినుంచో ఉన్నాయి. తాజాగా తెలంగాణ రాజ్‌భవన్, ప్రగతి భవన్ మధ్య దూరం బాగా పెరిగింది. గవర్నర్ తమిళిసై స్వయంగా చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనం. గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఢిల్లీ పర్యటన సందర్భంగా మళ్ళీ ఈ అంశం తెరమీదకు వచ్చిందనే చెప్పాలి. గతంలో ఎమ్మెల్సీల ఎంపిక విషయంలో వివాదం తలెత్తింది. కౌశిక్ రెడ్డికి ఎమ్మెల్సీ ఇచ్చే విషయంలో గవర్నర్ వ్యవహరించిన తీరుపై కేసీఆర్ అసహనం వ్యక్తం చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో భేటీ తర్వాత గవర్నర్ తమిళిసై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌లా మారాయి. మహిళ అనే చిన్నచూపుతో అవమానాలకు గురిచేస్తున్నారంటూ గవర్నర్ తమిళిసై దేశరాజధాని ఢిల్లీ వేదికగా ఆవేదన వ్యక్తం చేసారు. తాను ముఖ్యమంత్రిని అన్నగా భావిస్తానని, కానీ ప్రభుత్వంలోని కొందరు తనను కనీసం మహిళగానైనా గౌరవించడం లేదని, గవర్నర్ వ్యవస్థకైనా గౌరవం ఇవ్వడం లేదన్నారు. తాను పాల్గొనే కార్యక్రమాల్లో ఎవరూ పాల్గొనడం లేదన్నారు. కనీసం ప్రొటోకాల్ పాటించకుండా అవమానాలకు గురిచేశారని.. చర్యలు తీసుకునే అవకాశం ఉన్నప్పటికీ తాను ఆ పని చేయడంలేదన్నారు. రాజ్ భవన్‌లో ఇటీవల తల్లి మరణిస్తే ప్రధాని సైతం తనను పరామర్శించారని, కానీ ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం చూసేందుకు కూడా రాలేద న్నారు. కనీసం ఫోన్ చేసి కూడా పలకరించలేదని.. స్పెషల్ ఫ్లైట్ అడిగితే కూడా ఇవ్వలేదన్నారు. మోదీకి వ్యతిరేకంగా కేసీఆర్ మాట్లాడుతున్నప్పటి నుంచి గవర్నర్ తమిళిసై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలో రాజ్‌భవన్ చుట్టూ రాజకీయా లు తిరుగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా పెరిగిపోయిందని గవర్నర్.. అమిత్ షాకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. అయితే ఈ విషయంలో గవర్నర్ ఫిర్యాదు చేయడం అవసరం లేదు. ఎందుకంటే కేంద్రహోంశాఖ ఇంటిలిజెన్స్ నివేదికను తెప్పించుకుంటుంది. గుజరాత్‌లోని ముంద్రా పోర్టు నుంచి దేశంలోని పలు ప్రాంతాలకు డ్రగ్స్ సరఫరా అవుతుందన్న ఆరోపణలు వచ్చాయి. ఆఫ్ఘనిస్తాన్ నుంచి వస్తున్న డ్రగ్స్‌ను గుజరాత్ కేంద్రంగా దేశమంతా విస్తరిస్తున్నారని వార్తలు వచ్చాయి. నిజానికి కేంద్రం ఈ వ్యవస్థ కలిగి ఉన్నందున మళ్లీ గవర్నర్ నివేదిక ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇకపోతే గవర్నర్లను కూడా పార్టీ వారినే నియమిస్తున్నారు. బిజెపికి చెందిన వారే ఇప్పుడు గవర్నర్లుగా ఉన్నారు. కాంగ్రెస్ హయాంలో అలాగే జరిగింది. ఇప్పుడు తమిళసై కూడా తమిళనాడుకు చెందిన బిజెపి నాయకురాలే. దీనినిబట్టి ఇది కూడా పదవుల సర్దుబాటుకోసం చేసిన పదవిగానే చూడాలి. అందుకే గవర్నర్ల వ్యవస్థే సరికానే కాదు. ఈ వ్యవస్థ ఉత్సవ విగ్రహం లాంటిందని గుర్తించాలి. వీలయినంత త్వరగా గవర్నర్ వ్యవస్థను తొలగిస్తే ప్రభుత్వ ఖజానాపై కొంతయినా భారం తప్పుతుంది. రాష్ట్రాలకు చికాకులు కూడా తప్పుతాయి.

**పృథ్విరాజ్ గోసుకొండ**
**ఎడిటర్**

## గవర్నర్‌తో విభేదాలు..రాజకీయ వ్యూహంలో భాగమేనా?

- కేంద్రంతో అమీతుమీకి సిద్ధమయిన కెసిఆర్ ఎత్తుగడ
- కావాలనే గవర్నర్‌ను దూరం పెడుతున్న ప్రభుత్వం



**హైదరాబాద్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** తమిళిసై ప్రోటోకాల్ రగడ విషయంలో కేంద్రం సీరియస్‌గా వుందని తెలుస్తోంది. దీనిపై వివరణ ఇవ్వాలని సీఎస్ సోమేష్ కుమార్‌ని కేంద్రం ఆదేశించినట్టు తెలుస్తోంది. ఈ వివాదం ఇంకా కొనసాగుతుందా లేక దీనికి కేంద్రం ఫుల్ స్టాప్ పెడుతుందో చూడాలి. గవర్నర్ల వ్యవస్థపై సీపీఐ సీనియర్ నాయకులు నారాయణ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అనవసరమన్న భావన వ్యక్తంచేశారు. ఇకపోతే కేంద్రంపై యుద్ధం ప్రకటించిన క్రమంలో సిఎం తన ఆగ్రహాన్ని ,అసహనాన్ని వివిధరూపాల్లో కొనసాగిస్తున్నారు. గగవర్నర్ తమిళసైని పక్కనపెట్టిన తీరుకూడా ఆయన వ్యూహంలో భాగంగానే చూడాలి. కావాలనే కొంతకాలంగా కార్యక్రమాలకుఆమెను దూరంపెడుతున్నారు. ఇక్కడ గవర్నర్‌ను మాత్రమే దూరం పెడుతున్నారు. తమిళసై పై ఆయనకు పెద్దగా వ్యతిరేకత లేదనే చెప్పాలి. ప్రశాంత్కిశోర్ వ్యూహంలో కూడా ఇదో భాగం. కేంద్రాన్ని ధాన్యం సేకరణలో దుమ్మెత్తి పోస్తున్న తరుణంలో గవర్నర్‌ను కూడా తన రాజకీయ వ్యూహంలో చిక్కుకునేలా చేశారు. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయాలు అనూహ్యంగా ఉంటాయి. అవి రాజకీయపరమైనవి అయినా, పాలనాపరమైనవి అయినా అలాగే ఉంటాయి. ప్రగగతిభవన్ నిర్మాణం కావచ్చు... సచివాలయనిర్మాణం కావచ్చు,కాళేశ్వరం నిర్మాణం కావచ్చు.. ఆయన అనుకున్నదే తడవుగా చేపట్టారు. కరోనా వైరస్‌తో ప్రజలు బిక్కుబిక్కుమని గడుపుతుంటే సచివాలయాన్ని కూల్చివేయాలని నిర్ణయించడం కేసీఆర్‌కు మాత్రమే చెల్లింది. ప్రారంభంలో మినహాయించి సచివాలయం ముఖం కెసిఆర్ చూడలేదు. ఇప్పుడు అదే కేసీఆర్ అద్భుతమైన సచివాలయాన్ని కట్టేందుకు సంకల్పించారు. సామాన్య ప్రజలకు దర్శనం కూడా ఇవ్వకుండా ప్రగతి భవన్‌కే పరిమితమైన ఆయన తాను ఏమి చేసినా చెల్లుబాటు అవుతుందని బలంగా నమ్ముతున్నారు. అందుకే గవర్నర్‌ను సైతం దూరంగా పెట్టారనే అనుకోవాలి. తెలంగాణలో నెలకొన్న రాజకీయ పరిస్థితులు గమనిస్తే ఆయనలో అతి విశ్వాసం ఏర్పడింది. రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం లేకపోవడంతో కేసీఆర్‌ను గట్టిగ నిలదీసే వారు లేరు. ఉన్నవాళ్లు నిలదీసినా లెక్కచేసే గుణం కెసిఆర్‌కు లేదు. ప్రధాన ప్రతిపక్షాలైన కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీలు చేతులు కలిపే అవకాశం ఏమాత్రం లేనందున తన అధికారానికి ఢోకా లేదన్న ధీమాతో కెసిఆర్ ఉన్నట్టున్నారు. అయితే... రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను తనకు అనుకూలంగా మలచుకోవడానికి బీజేపీ ప్రయత్నాలు మొదలుపెట్టింది. 2022 ప్రథమార్థంలో జమిలి ఎన్నికలు జరిగే పక్షంలో బీజేపీ తన దృష్టిని మరింత కేంద్రీకరించవచ్చు. బహుశా ఈ పరిణామాలను గమనించిన కేసీఆర్ ఆ పార్టీతో తలపడడానికి నిర్ణయించుకున్నారు. బిజెపి కూడా కెసిఆర్‌ను పెద్దగా పట్టించుకోవడం లేదు. కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో సహకారం అందడంలేదు. అందుకే కెసిఆర్ ఇప్పుడురాజకీయయుద్ధంమొదలు పెట్టారు. అంతేగాకుండాకేసీఆర్ నిర్ణయాలు ఎప్పుడు ఎలా ఉంటాయో ఊహించడం కష్టం. ఎలాంటి ఎత్తుగడల నయినా పసిగట్టే నైపుణ్యం ఉన్న కేసీఆర్ బీజేపీ ఢిల్లీ పెద్దలతో స్నేహంగా ఉన్నట్టు నటిస్తూ వచ్చి.. ఇప్పుడునేరుగా యుద్ధం ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పట్టించుకోకపోవడంతో తన మంత్రులతో తిట్టించడం మొదలుపెట్టారు. మంత్రివర్గ సమావేశాల్లో కూడా బీజేపీని విమర్శిస్తున్నారు. అదే సమయంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై తన వంతుపాత్ర పోషించడం మొదలుపెట్టారు. రాజ్యాంగం ప్రకారం ముఖ్యమంత్రులకు తెలియజేసిన తర్వాత అధికారులను పిలిపించుకునే అధికారం గవర్నర్‌కు ఉంటుంది. అయితే, రాజకీయ కారణాలవల్ల గవర్నర్లు కొన్ని సందర్భాల్లో మౌనంగా మరికొన్ని సందర్భాల్లో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఏదేమైనా ప్రజలు ఎన్నుకున్న ముఖ్యమంత్రిని కాదని గవర్నర్ అధికారం చలాయించడాన్ని సహజంగానే హర్షించరు. మొత్తానికి గవర్నర్ తమిళిసై నిర్ణయంతో బీజేపీ-టీఆర్ఎస్ మధ్య ప్రత్యక్షపోరుకు తెరతీసినట్టయింది. బీజేపీ నాయకుల మాటలలో పదును పెరగగా, అధికార పార్టీవాళ్లు కూడా అదే స్థాయిలో ఎదురుదాడి మొదలుపెట్టారు.

## శాయంపేట వద్ద ఘోరరోడ్డు ప్రమాదం

హనుమకొండ, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు): హనుమకొండ జిల్లాలోని శాయంపేట మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మండలంలోని మాందారిపేట వద్ద శుక్రవారం ఉదయం కూలీలతో వెళు_న్న ఆటోను లారీ ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందారు. మరో తొమ్మిది మందికి తీవ్రంగా గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. బాధితులంతా పత్తిపాక గ్రామానికి చెందినవారని వెల్లడించారు. ప్రమాద సమయంలో ఆటోలో 25 మంది మహిళా కూలీలు ఉన్నారని చెప్పారు. వారంతా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లిలో మిర్చి తోట ఏరడానికి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతి చెందిన ఘటనపై మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో మరో 8 మందికి తీవ్రగాయాలు కావడం పట్ల తీవ్ర విచారం తెలిపారు. క్షతగాత్రులను వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం వాఅండగా ఉంటుందని హామీ ఇచ్చారు. కాగా, శాయంపేట మండలం పత్తిపాక నుంచి మొగుళ్లపల్లికి మిరపతోట పనులకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని, ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు చేసి, తగిన చర్యలు తీసుకోవాలని పోలీసులను మంత్రి ఆదేశించారు.

## బిజెపి నేతలు దమ్ముంటే ధాన్యం కొనిపించాలి

నిజామాబాద్, ఎప్రిల్ 8 (అక్షర వెలుగు): కేంద్ర ప్రభుత్వ తన వైఖరిని మార్చుకొని ప్రస్తుత యాసంగిలో రైతులు పండించిన ప్రతి వడ్లగింజను కొనుగోలు చేయాలని మంత్రి వేముల ప్రశాంత రెడ్డి డిమాండ్ చేశారు. ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. కేందప్రభుత్వ తీరును రైతులు గమనిస్తున్నారని, అదనుచూసి తగిన విధంగా సమాధానం చెబుతారన్నారు. ఈనెల 11న ఢిల్లీలో పెద్దఎత్తున నిరసన దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. శుక్రవారం గ్రామాల్లో ప్రతి ఇంటిపై నల్లజెండా ఎగురవేసి నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించి తన ఇంటిపైనా మంత్రినల్లాజెండా ఎగురేశారు. ఈ సందర్భంగా కేంద్రం వైఖరపై మండిపడ్డారు. ప్రత్యేకించి కేందరమంత్రి పీయూష్ గోయల్ వ్యాఖ్యలు దారుణంగా ఉన్నాయన్నారు. ఉప్పుడు బియ్యంపై విపరీత వ్యాఖ్యలు చేశారని అన్నారు. తెలంగాణ ప్రజలు నూకలు తినడం అలవాటు చేసుకోవాలని కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అనడం ఆయన అహంకార పూరిత ధోరణికి నిదర్శనమని అన్నారు. కోటి 80లక్షల మంది రైతులు టీఆర్ఎస్ పార్టీ వెంట ఉన్నారని, రాష్ట్రంలో బీజేపీ స్థానం కోల్పోతుందన్న భయంతో రైతులపై కుట్ర రాజకీయం చేస్తోందని వివరించారు. రైతుపక్షాన జరిగే ఈ పోరాటానికి అన్ని వర్గాలు కలిసి రావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నేతలు నినాదాలు చేశారు. రైతులు పండించిన వరి పంటను కొనుగోలు చేసే వరకు పోరాటం ఆగదని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఇచ్చిన మాట ప్రకారమే రైతులు పెద్దఎత్తున వరి పంటను వేశారని కేంద్రాన్ని ఒప్పించి యాసంగి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చూడాల్సిన బాధ్యత ఆయనదేనని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, బీజేపీ ఎంపీలు తెలంగాణ బిడ్డలైతే వరి ధాన్యం కొనుగోలు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని లేదంటే రాజీనామా చేయాలని అన్నారు. పంజాబ్‌లో ఎలాంటి నిబంధనలు లేకుండా పంట కొనుగోలు చేసి తెలంగాణపై మాత్రం వివక్ష చూపుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రాంత రైతులు రోడ్డున పడ్డారంటే, రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారంటే కారణం కేంద్ర ప్రభుత్వం తమ బాధ్యతను విస్మరించడం వల్లనేనని ఆయన అన్నారు.

## నిరసనల వెల్లువ

(మొదటి పేజీ తరువాయి..)శవయాత్రలు నిర్వహించారు. బీజేపీ వ్యతిరేకంగా గ్రామాల్లో నల్ల జెండాలు ఎగుర వేస్తూ ప్రజలు తమ నిరసనను తెలియజేస్తున్నారు. తెలంగాణలో పండిన ధాన్యాన్ని కేంద్రమే కొనుగోలు చేయాలని బీజేపీ ప్రభు త్వాన్ని డిమాండ్ చేస్తూ టీఆర్ఎస్ పార్టీ ఆందోళనలకు పిలుపు నిచ్చింది. అందులో భాగంగా శుక్రవారం వేల్పూర్ మండల కేంద్రం లోని తన ఇంటిపై మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి నల్ల జెండా ఎగరవే శారు. తెలంగాణ వడ్ల కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. అలాగే తన ఇంటిపై మంత్రి గంగుల కమలాకర్ నల్ల జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీసం బీజేపీ రైతుల కోసమైనా ధాన్యం కొనాలన్నారు. బండి సంజయ్, కిషన్ రెడ్డి కొనుగోళ్ల బాధ్యతను తీసుకోవాలన్నారు. ఇన్ని ఆందోళనలతో అయినా కేంద్రం కళ్లు తెరవాలన్నారు. హర్యానా, పంజాబ్ కంటే ఇంకా తీవ్రంగా రైతు ఉద్యమం చేస్తామ న్నారు. పట్టణ, గ్రామాల్లో రైతులు, పార్టీ కార్యకర్తలు నల్లజెండాలతో నిరసన ప్రదర్శనలు చేస్తున్నారు. ప్రధాని మోదీ దిష్టి బొమ్మలను దహనం చేస్తూ తమ ఆగ్రహాన్ని ప్రదర్శిస్తు న్నారు. కొన్ని చోట్ల రైతులు స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. దీంతో గ్రామాల్లో బీజేపీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నల్ల జెండాలు రెపరెపలాడుతున్నాయి. యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర వైఖరికి నిరసనగా రైతుల పక్షానా మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తన నివాసంపై నల్లజెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వరి ధాన్యం కొనుగోళ్లలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న సాచివేత ధోరణికి నిరసనగా ఈ నల్లజెండాను ఎగురవేశామన్నారు. సీయం కేసీఆర్, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ప్రతి ఒక్కరూ నల్లజెండాలను ఎగురవేసి రైతులకు సంఘీభావం తెలపాలని కోరారు. తెలంగాణ రైతన్నలు పండించిన వరి ధాన్యం కొనుగోలు చేయాలని, తెలంగాణ పట్ల కేంద్రం వివక్షను వీడనాడాలని డిమాండ్ చేశారు. వడ్లు కొనేదాకా రైతుల తరపున కేంద్రంపై పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. ఊరూరా ఇండ్లపై నల్లజెండాలు ఎగురవేలని, గ్రామ కూడళ్లలో కేంద్రం దిష్టిబొమ్మలు దహనం చేసి ఢిల్లీ వరకు ఈ నిరసన సెగలు తాకేలా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నిరసర కార్యక్రమంలో భాగంగా నల్లగొండలోని తన నివాసంపై ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఉదయాన్నే నల్లజెండా ఎగుర వేశారు. మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నల్లజెండా ఎగురువేశారు. రైతులు పండించిన ప్రతి గింజను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## రాష్ట్రంలో డ్రగ్స్ మాఫియా పెరిగింది

(మొదటి పేజీ తరువాయి..) వేడుకలకు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి..బండి సంజయ్ ఎందుకు రాలేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్‌కు కోపం వస్తుందనే కిషన్‌రెడ్డి, సంజయ్ రాలేదన్నారు. కిషన్‌రెడ్డి సిటీలో ఉండి ఎందుకు రాజ్‌భవన్‌కి వెళ్లలేదని రేవంత్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణలో పరిపాలన గాడి తప్పిందని వెంటనే గవర్నర్ జోక్యం చేసుకోవాలని కోరారు. గవర్నర్‌కి సానుభూతి చెప్పాల్సిన బాధ్యత సీఎం మీద ఉందన్న ఆయన.. బాధ్యతా రహిత్యంగా వ్యవహారం చేస్తారని అనుకోలేదన్నారు.. అయితే, ఇదే సమయంలో.. గవర్నర్ ప్రతీ చర్యను సమర్థించడం లేదన్నారు. మరోవైపు, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఇద్దరూ బీజేపీ నాయకులు కదా వారికి టీఆర్ఎస్ ఓటేసి.. గవర్నర్ బీజేపీ కార్యకర్త అంటే ఎలా అని నిలదీశారు.. అవసరం కోసం ఇలాంటి మాటలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు..

## అన్నివర్గాలను మోసం చేస్తున్న కెసిఆం

(మొదటి పేజీ తరువాయి..)నిర్ణయమైన కేసీఆర్ తీసుకుంటాడని విమర్శించారు. హుజురాబాద్ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి అయోమయంలో పడ్డాడన్నారు. ఎప్పుడైన గంటలకొద్దీ ప్రెస్ మీట్స్ ఉన్నాయా? మరి ఇప్పుడు ఎందుకు పెడుతున్నాడు.రాష్ట్రంలో రాబోవు రోజుల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రాష్ట్ర ప్రజలు మార్పును కోరుకుంటున్నారన్నారు.

## అనవసరంగా నోరు పారేసుకుంటున్న గవర్నర్

(మొదటి పేజీ తరువాయి..) శుక్రవారం మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్‌పై దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇంద్రకరణ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఉగాది రోజున గవర్నర్ యాదాద్రికి వెళ్లారు. 20 నిమిషాల ముందు చెబితే ప్రోటోకాల్ పాటించడం కష్టంగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. గవర్నర్ నోరు పారేసుకోవడం మానుకోవాలి. ఆమె తన పరిధిలో ఉంటే అందరూ గౌరవిస్తారని మంత్రి పేర్కొన్నారు. గవర్నర్ రాజ్యాంగ పరంగా నడుచుకునే విధంగా వ్యవహరిం చాలన్నారు. తమిళనాడు రాష్ట్ర బీజేపీ అధ్యక్షురాలిగా కొనసాగిన తమిళిసై.. ఇప్పుడు కూడా అదే విధంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. గవర్నర్ వక్రబుద్ధితో వ్యవహరించడం సరికాదన్నారు. తాను అసెంబ్లీని రద్దు చేసేదాన్ని అని తమిళిసై మాట్లాడారు. ఉమ్మడి ఏపీలో అసెంబ్లీని రద్దు చేసిన రామ్‌లాల్‌కు ఏం జరిగిందో తమిళిసై గుర్తుకు తెచ్చుకోవాలని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సూచించారు. మొత్తంగా తెలంగాణ ప్రభుత్వం, గవర్నర్ మధ్య వివాదం తారాస్థాయికి చేరింది. ప్రభుత్వం సరైన గౌరవం ఇవ్వడం లేదని, ప్రొటోకాల్ పాటించకుండా అవమానిస్తుందంటూ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ఆరోపించిన విషయం తెలిసిందే. గవర్నర్ తమిళిసై.. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో భేటీ అనంతరం గురువారం ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ప్రభుత్వం వివక్ష చూపుతోందని.. వ్యక్తిగతంగా తనను అవమానించినా భరిస్తానని, కానీ వ్యవస్థకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందంటూ పేర్కొన్నారు. హోంమంత్రి అమిత్ షాను కలిసిన తర్వాత గవర్నర్ తమిళిసై వక్రబుద్ధి బయటపడిందంటూ ఇంద్రకరణ్ రెడ్డి మండిపడ్డారు. ఎక్కడ అవమానం జరిగిందో గుర్తుచేసుకోవాలంటూ సూచించారు. ఉగాది రోజున యాదాద్రికి వస్తున్నట్టుగా 20 నిమిషాల ముందు చెప్తే ప్రోటోకాల్ ఎలా పాటిస్తారంటూ నిలదీశారు. రాజ్యాంగ బద్ధంగా ఇవ్వాల్సిన గౌరవం, ప్రోటోకాల్ ఇస్తున్నామని.. నోరు పారేసుకోవడం మానుకోవాలంటూ గవర్నర్‌కు ఇంద్రకరణ్ రెడ్డి సూచించారు.

## యధాతథంగా ఆర్‌బిఐ పరపతి విధాన

(మొదటి పేజీ తరువాయి..)తొలినాళ్లనుండి ద్రవ్య లభ్యతను మెరుగపర్చాలన్న ఉద్దేశంతో ప్రారంభమైన సర్దుబాటును .. ఆర్‌బిఐ ఇంకా కొనసాగిస్తుంది. ఇప్పుడిప్పుడే ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతున్నందున తాజా సమీక్షలో ఈ నిర్ణయం తీసుకుంది. మరోవైపు అమెరికాలో వడ్డీరేట్లను పెంచనున్నట్లు ఫెడరల్ రిజర్వ్ స్పష్టం చేసింది. దేశీయంగా ఇంధన, కమొడిటీ ధరలు పెరిగి ద్రవ్యోల్బణం కలవరపెడుతోంది. అయినప్పటికీ.. ఆర్‌బిఐ మాత్రం వడ్డీరేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు.

## బ్యాంకు మోసాలను అరికట్టే యత్నం

(మొదటి పేజీ తరువాయి..)ప్రకటించారు. కార్డ్ లెస్ విత్‌డ్రా ద్వారా వినియోగదారుడు తన వద్ద బెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేకున్నా ఏటీఎం నుంచి నగదును విత్‌డ్రా చేసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా కార్డ్ స్కిమ్మింగ్, కార్డ్ క్లోనింగ్ లాంటి చర్యలను కూడా అడ్డుకోవచ్చని ఆయన అన్నారు. క్రెడిట్ లేదా డెబిట్ కార్డుల జారీని ఆపేది లేదని ఆర్బీఐ గరవ్నర్ తెలిపారు. ఆ కార్డులను కేవలం క్యాష్ విత్‌డ్రాల కోసమే కాదు అని, వాటిని రెస్టారెంట్లు, షాపులు, విదేశీ టూర్ల సమయంలో వాడుకునే వీలుందన్నారు. ఆ కార్డులను ఎప్పటికీ కంటిన్యూ చేస్తామన్నారు. కార్డు మోసాలు పెరుగుతున్న క్రమంలో అన్ని బ్యాంకులు దీనిని పాటించాలని సూచించింది. ఇకపోతే నిపుణుల అంచనాలను నిజం చేస్తూ.. కీలక వడ్డీ రేట్లను వరుసగా 11వ సారి యథాతథంగా ఉంచుతూ ఆర్‌బీఐ నిర్ణయం తీసుకుంది. దేశీయంగా ద్రవ్యోల్బణం పైపైకి ఎగబాకుతున్నా.. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, ముడి చమురు ధరల పెరుగుదల వంటి అంతర్జాతీయ పరిస్థితుల మధ్య ఈసారి కూడా కీలక రేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. రెపోరేటు 4 శాతంగా ఉంచగా రివర్స్ రెపో రేటును 3.35 శాతంగా కొనసాగించనున్నట్లు శక్తికాంత దాస్ తెలిపారు. మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ రేటు 4.25 శాతంగానే ఉండనుంది. 2020 మే 22న చివరిసారిగా వడ్డీ రేట్లలో మార్పులు చేసింది ఫలితంగా రెపో రేటు చరిత్రలో కనిష్ఠమైన 4శాతానికి దిగొచ్చింది.భారత ఆర్థిక వ్యవస్థ సరికొత్త, పెను సవాలును ఎదుర్కొంటోందని రష్యా-ఉక్రెయిన్ యుద్ధాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు శక్తికాంత దాస్. ఒమిక్రాన్‌ను సమర్థంగా ఎదుర్కోవడం వల్ల కలిగిన లాభాలను.. భౌగోళిక-రాజకీయ ఉద్రిక్తతల కారణంగా కోల్పోవాల్సి వచ్చిందని వివరించారు. అయితే.. విదేశీ మారక నిల్వలు పుష్కలంగా ఉన్నాయని.. ఆర్థిక వ్యవస్థను రక్షించేందుకు ఆర్‌బీఐ సర్వసన్నద్ధమై ఉందని స్పష్టం చేశారు. భారత దేశ ఆర్థిక వృద్ధిపై యుద్ధం ప్రతికూల ప్రభావం చూపుతుందని అంచనా వేశారు.2022-23 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు అంచనాలను 7.2 శాతానికి తగ్గిస్తున్నట్లు తెలిపారు.పెట్రో మంటతో ద్రవ్యోల్బణం మరింత(4.5శాతం నుంచి 5.7శాతానికి) పెరుగుతుందని, వంట నూనెల ధరలు కొంతకాలం అధికంగానే ఉంటాయని చెప్పారు.

## పాడి అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి..)పరిశ్రమ అభివృద్ధికి ఎంతో దోహదపడుతాయన్నారు. జీవాల ఆరోగ్య పరిరక్షణపై పశుసంవర్ధక శాఖ ప్రత్యేక కార్యాచరణతో పని చేస్తుందని స్పష్టం చేశారు. జీవాల వద్దకే వైద్య సేవలు తీసుకెళ్ళే విధంగా సంచార పశువైద్యశాలలు పని చేస్తున్నాయన్నారు. పాడి రైతులకు లీటర్ పాలకు రూ. 4 నగదు ప్రోత్సాహకం అందిస్తున్నాం.. ఇలా ఇవ్వడం దేశంలో ఎక్కడా లేదన్నారు. మూసివేత దశకు చేరుకున్న విజయ డెయిరీ రూ. 650 కోట్ల టర్నోవర్ కు చేరుకుంది. రూ. 1,000 కోట్ల టర్నోవర్ లక్ష్యంగా మరిన్ని కార్యక్రమాలు చేపడుతున్నామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.

# వాగుల వైపు ఇసుకాసురుల కన్ను




## పోతాగు పరివాహక ప్రాంతాల్లో వందల ఎకరాల ఇసుక నేలలు

> మునుగోడు నియోజకవర్గం పరిధిలో ఆడాగు, పోతాగు అనే రెండు వాగుల పరివాహక ప్రాంతాలలో వందల ఎకరాల భూములలో ఇసుక సంవృద్ధిగా ఉంది. ఈ సహజ ఇసుక పై ఇసుక దళారుల కన్ను పడింది. ఈ ప్రాంత అమాయక రైతులకు ఆశ చూపి ఇసుకను తరలించడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు దళారులు.

**మునుగోడు, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** ఇటీవల ఓ రైతు తన వ్యవసాయ భూమిలో ఇసుకను తొలగించాలని సంబంధిత శాఖల అధికారులకు అర్జీ పెట్టుకోగ అధికారులు పర్మిషన్‌లు ఇచ్చారు. ఇంత వరకు బాగానే ఉన్నా... ఇసుకను రవాణా చేసుకోవలిసిన అవసరం ఏమిటి అనేది పర్యవరణ వేత్తల ప్రశ్న. ఇసుకను తరలించడానికి అంత పెద్దమొత్తంలో రోడ్డును వేయటంలో ఆంతర్యం ఏమిటి ?. రైతుకు ఇసుక అడ్డంకి అనుకుంటే పక్కనే ఉన్న ఇసుక వాగులోకి ఇసుక దిబ్బలను తొలగించాలి. కాని ఇక్కడి పర్యవరణం పాడైపోయేట్లుగా ఇసుకను వేరే ప్రాంతానికి తరలించడం ఏంటని నొక్కి వొక్కానిస్తున్నారు పర్యావరణవేత్తలు. పోతాగు పరివాహక ప్రాంతాల రైతులు.. ఈ రోజు ఒకరు, రేపు మరొకరు ఇసుకను అమ్ముకుంటూ వెళితే వాగుల పరిరక్షణ కరువౌతుంది..! సొంత భూముల పేరుతో రైతులు ఇసుక అమ్మకాలను మొదలుపెడితే... వందల ఎకురాల ఇసుక భూములు దళారుల చేతుల్లోకి వెళితే.. రేపటి రోజు భూ గర్భజలాలు అడుగంటిపోయి.. త్రాగటానికి నీరు లేక, పంట పండించుకోవడానికి నీరు లేక కరువు కాటకాలకు తావిచ్చే పరిస్థితి దాపరిస్తుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు.

> పర్యవరణ పరిరక్షణకు తూట్లు పొడుస్తూ..., చెక్‌డ్యామ్, కుంటలు, చెరువులను పరిరక్షించాల్సిన మానవుడు వికృత క్రీడలకు పూనుకుంటున్నాడు. తన గోతిని తనే త్రవ్వుకుంటున్నట్లూ, తను క్రూచ్చున్న కొమ్మను తానే నరుక్కుంటున్న చందంగా ప్రవర్తిస్తున్నాడు



ఇసుకతో కూడిన నేలలు పోతాగు ఆడాగు పరివాహక ప్రాంతం (సాటిలైట్ చిత్రం)

జనం కోసం - మన అక్షరం
అక్షర వెలుగు
www.aksharavelugu.com
తెలుగు దిన పత్రిక



# ఎలాంటి విచారణకైనా సిద్ధం..!

- అధికారుల అవినీతి..అక్రమాలపై ఫిర్యాదు చేసినందుకు కక్ష్య సాధింపు..
- 200 వోచర్లు దగ్గర పెట్టుకొని 5 నెలల నుండి పీడిస్తున్నారు..
- అధికారులపై చేసిన ఫిర్యాదులను విత్ డ్రా చేసుకోవాలని ఒత్తిడి చేస్తున్నారు..
- కరీంనగర్ జోన్ లీగల్ మెట్రాలజీ లైసెన్స్ హెూల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుల వెల్లడి




**కరీంనగర్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** నకిలీ రశీదులతో లక్షలు కొల్లగొట్టారని వస్తున్న ఆరోపణలు అవాస్తవాలని, ఈ అంశంలో తాము సీసీఎస్ పోలీసులకు అన్ని విధాల సహకరిస్తామని, ఎలాంటి విచారణకైనా సిద్ధమని తూనికలు, కొలతల శాఖకు అనుబంధంగా పని చేస్తున్న కరీంనగర్ లైసెన్స్ హెూల్డర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు స్పష్టంచేశారు. శుక్రవారం నగరంలో ని హుస్సేనీపుర లోని అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యూ. రాజేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ లోని లీగల్ మెట్రాలజీ రాష్ట్ర కార్యాలయంలో విమల్ బాబు అనే అధికారి కనుసన్నల్లో ఆయన సూచన మేరకు కరీంనగర్ అధికారులైన రవీందర్, లక్ష్మి అనే అధికారులు తమను టార్గెట్ చేసి అవినీతి పరులుగా ముద్ర వేయాలనే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. గత కొద్ది సంవత్సరాలుగా తాము లైసెన్స్ హెూల్డర్స్ గా లీగల్ మెట్రాలజీ శాఖలో పని చేస్తున్నామని, నాటి నుంచి సాఫీగా జరుగుతున్న వ్యవను భ్రష్టు పట్టించేందుకు, సమర్థవంతమైన అధికారులను, అవినీతి పరులుగా ముద్ర వేసి తప్పించేందుకు 200 వోచర్లను దాచిపెట్టి రవీందర్, లక్ష్మి అనే కరీంనగర్ అధికారులు, విమల్ బాబు అనే హైదరాబాద్ అధికారి సూచనల మేరకు సమస్యను సృష్టించి తమను వేధింపులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. విమల్ బాబు, రవీందర్ అనే అధికారుల అక్రమాలపై, రవీందర్ పొందిన అక్రమ పోస్టింగ్ పై, ఫెక్ డిగ్రీ సర్టిఫికేట్లపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినందుకు కక్ష్య సాధింపులో భాగంగా తాము లక్షల రూపాయలను కాజేసినట్లు వక్రీకరించి చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. వీరందరూ అధికారులు ఒకే సామాజిక వర్గానికి సంబంధించి ఉండటంతో తమపై చేసిన ఫిర్యాదులు విత్ డ్రా చేసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని మధ్యవర్థులతో రవీందర్, లక్ష్మి లు చెప్పడం చూస్తుంటే ఎవరు.. ఎవరిని బ్లాక్ మెయిల్ చేస్తున్నారో అర్థం చేసుకోవచ్చున్నారు. ఇదిలా ఉండగా కరీంనగర్ లీగల్ మెట్రలజీ కార్యాలయములో లైసెన్స్ పొందిన రిపైరర్లను హైద్రాబాదు ప్రధాన కార్యాలయంలో ఉన్నతాధికారిగా పని చేస్తున్న అధికారి అండ చూసుకొని ఆ అధికారి సామాజిక వర్గానికి చెందిన, కరీంనగర్ జిల్లా అధికారి, కరీంనగర్ కార్యాలయంలో టెక్నీకల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, లైసెన్స్ రిపేరర్లు మంగళవారం రోజున రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి గంగుల కమలాకర్ ను కలిసి మొర పెట్టుకున్నారు. గతంలో సిరిసిల్ల జిల్లా అధికారిగా పని చేస్తున్న సమయంలో అక్కడి రిపేరర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కరీంనగర్ అసిస్టెంట్ కంట్రోలర్ విచారణ జరిపి నివేదిక ఇచ్చారు. అది తనకు అనుకూలంగా లేకపోవడం వలన అప్పటి జిల్లా అధికారిగా పని చేసిన ప్యారం రవీందర్ తనకు అనుకూలంగా విచారణ నివేదిక కోసం, కరీంనగర్ జిల్లా కు సంబంధం లేని హైదరాబాద్ లో పనిచేస్తున్న విమల్ బాబు అనే అధికారిని నిబంధనలకు విరుద్ధంగా పిలిపించుకుని, తనకు అనుకూలంగా నివేదిక ఇప్పించుకున్నట్లు, సదరు అధికారికి అతని కుటుంబ సభ్యులకు వేములవాడ దేవస్థానంలో విఐపి దర్శనం చేయించి, అన్ని విధాల సహకారం అందించి, అప్పటి సిరిసిల్ల అధికారిగా పని చేసిన రవీందర్ కల్పించినట్లుగా తెలుస్తుంది. అనధికారంగా విచారణకు వచ్చిన అధికారులు, నిందితుడైన అధికారితో ఆతిథ్యం పొందడంపై సదరు రిపైరర్లు కంట్రోలర్ గారికి పిర్యాదు చేయడం జరిగింది. సదరు జిల్లా అధికారి రవీందర్ నియామకం నిబంధనలకు విరుద్ధంగా, జరిగినట్లు ఒక రిటైర్డ్ అధికారి పిర్యాదు మేరకు విచారణ జరిపి అక్రమ నియామకం నిజమేనని తేల్చారు. ఆ నియామకం కూడా విమల్ బాబు అనే అధికారి నిబంధనలకు విరుద్ధంగా చేసినట్టుగా తెలిసింది. వీటన్నింటిపైన విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవలసిందిగా 09.12.21న జీవో ఆర్టీ నెంబర్ 43 ద్వారా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వీటన్నింటికి కరీంనర్ కు చెందిన లైసెన్సేడ్ రిపేరర్లు కారణమని ఆగ్రహించిన విమల్ బాబు తన సామాజిక వర్గానికి చెందిన కరీంనగర్ టెక్నీకల్ అసిస్టెంట్ లక్ష్మి అనే ఉద్యోగిని ద్వారా రిపేరర్లపై తప్పుడు కేసులు పెట్టించి, తనకు అధికార పరిధి లేకున్నా కరీంనగర్ వచ్చి రిపేరర్లపైన ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టారని అక్రమ కేసులను బనాయించినట్లు, రిపేరర్లు మంత్రి గంగులకు మొర పెట్టుకొగా.. సానుకూలంగా స్పందించిన మంత్రి ఈ కేసు విషయంలో నిజా, నిజాలు నిగ్గు తేల్చి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని లీగల్ మెట్రాలజీ హైదరాబాద్ ఉన్నతాధికారులను, కరీంనగర్ సీసీఎస్ పోలీసులను ఆదేశించారన్నారు. ఈసమావేశంలో షేక్ ఆరిఫ్, జైద్ బాబా, సమద్, ఖలీల్, సయిదోద్దీన్, సూర్యశేఖర్, జుబేర్, ఆయాజ్ ఖాన్ తదితరులు ఉన్నారు.

### లైసెన్స్ రిపేరర్లపై ఎలాంటి కేసులు నమోదు కాలేదు..
### విచారణ కొనసాగుతోంది

నకిలీ రశీదులకు సంబంధించిన కేసులో లైసెన్స్ రిపేరర్లతో పాటు ఎవరిపై ఎలాంటి కేసులు నమోదు చేయలేదు. ఇంకా విచారణ కొనసాగుతోంది. లైసెన్స్ రిపేరర్లు పూర్తి స్థాయిలో విచారణకు సహ కరిస్తున్నారు. వోచర్ల ఆన్లైన్ ప్రక్రియ లో ఎటువంటి అక్రమాలు జరగలేదని, వోచర్ల గల్లంతులో లైసెన్స్ రిపేరర్ల పాత్ర కనిపించడం లేదని ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చాము. ఒకరిద్దరు లైసెన్స్ లేని వ్యక్తులు నకిలీ రశీదులు ఇచ్చినట్లు తెలుస్తోందని ఈ కేసును విచారిస్తున్న సీసీఎస్ సిఐ వెంకట్నర్సయ్య తెలిపారు.

**- వెంకట నర్సయ్య సిఐ సీసీఎస్**

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దాసరి



**పెద్ద పల్లి, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** సుల్తానాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1995-96) బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు బహుకరించిన 50 LPH ప్యూరి ఫైయిడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ని ప్రారంభం చేసిన ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , ఎంపీపీ బాలాజీ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత-రమేష్, AMC ఛైర్మెన్ బుర్ర శ్రీనివాస్, KDCCB డైరెక్టర్ శ్రీగిరి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, Dr ఐల రమేష్,పట్టణాధ్యక్షులు గుణపతి,సూర శ్యామ్,కౌన్సిలర్ అనుమాల అరుణ-బాపురావు,తెరాస ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్లు కొనలేక టిఆర్ఎస్ రాజకీయ డ్రామాలు

- పంటల పై ఆంక్షలు విధించిన చరిత్ర టీఆర్ఎస్ దే
- బాయిల్డ్ రైస్ ఇవ్వబోమని చెప్పింది వాస్తవం కాదా .?
- దేశంలో ఎక్కడా లేని కొనుగోలు పంచాయితీ తెలంగాణలో ఎందుకుంటుంది..
- సాగునీటి ప్రాజెక్టులకు లక్ష కోట్లుఖర్చుపెట్టింది ...పంట కొనక పోవడానికా
- కేంద్రం నెపం తో రాజకీయ లబ్ది కోసం ఆరాటం..
- ఉమ్మడి జిల్లా రైతు సదస్సులో బిజెపి నేత , మాజీ మంత్రి చంద్రశేఖర్ ఘాటైన వ్యాఖ్యలు ..
- వడ్ల కొనుగోలు పై కెసిఆర్ ప్రభుత్వ వైఖరిపై మండిపడ్డ
- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్యేలు కటకం మృత్యుంజయం, బొడిగె శోభ ..




**కరీంనగర్, ఏప్రిల్ 7 (అక్షర వెలుగు):** తెలంగాణలో రైతుల వడ్లను కొన లేక టిఆర్ఎస్ రాజకీయ డ్రామాలు చేయడానికి రోడ్డెక్కింద ని, మక్కా జొన్న పంట వేయవద్దు , సన్న వడ్లు వేయాలి, వరి వేస్తే ఉరి అని పంటలపై ఆంక్షలు పెట్టిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వం కే దక్కుతుందని, రాష్ట్రం నుండి బాయిల్డ్ రైస్ ఇవ్వబోమని కేంద్రంతో అగ్రిమెంట్ చేసుకొని, కొనుగోళ్ల పంచాయతీ పెట్టి చిల్లర రాజకీయాలు చేస్తోందని, దేశంలో ఎక్కడా లేని కొనుగోళ్ల సమస్య తెలంగాణ లో ఎందు కుంటుందని , రైతులను తప్పుదారి పట్టించడానికి రాజకీయ వేషాలు వేస్తుందని, ఇట్టి అంశంలో కేంద్రం నెపం నెట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం మూర?త్వమని బీజేపీ నేత , మాజీ మంత్రి చంద్రశేఖర్ మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "రైతు సదస్సు" లో భాగంగా శుక్రవారం కరీంనగర్లోని శివ రమేష్ గార్డెన్లో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా సదస్సులో మాజీ మంత్రి చంద్రశేఖర్, పాల్గొని ప్రసంగించారు . టిఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయడ్రామా కంపెనీగా మారిందని, తెలంగాణ లో అన్ని వర్గాల ప్రజల ,ఉద్యోగుల , రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. భూములు అమ్ముకోగా వచ్చిన డబ్బుతోనే జీతాలు ఇచ్చే దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకు వచ్చారన్నారు . హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ముఖ్యంగా నేడుయాసంగి పంట నూకలు ఎక్కువ అవుతాయని , క్వింటాల్ వరి ధాన్యంలో 65 కేజీల బియ్యం FCI కి పెడతారని ,100 కేజీ లకు 16 కేజీలు నూకలు అనుమతి ఇస్తారని చెప్పారు .ఎండాకాలం అయితే సుమారు 25 కిలోలు వస్తాయి కావొచ్చు ఇందులో తేడా 9 కేజీలు మాత్రమే అనే విషయం గ్రహించాలన్నారు. నూకలు కూడా కేజీ 19/- అమ్ము తారని ,బియ్యం 29/- అమ్ము తారని,ఆ తేడా ఇస్తే మాకు నష్టం రాదని మిల్లర్లు అంటున్నా కెసిఆర్ ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. యాసంగి బాయిల్డ్ రైస్ కొనుగోళ్లతో నూకలతో తేడా వచ్చినా సొమ్ము వందల కోట్లు దాటదని , రైతుల కోసం ఆ మాత్రం టిఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టకపోవడం దారుణమన్నారు . మాజీ శాసనసభ్యులు కటకం మృత్యుంజయం, బొడిగె శోభ, కాశిపేట లింగయ్య లు కెసిఆర్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నాడి రాజిరెడ్డి, జగిత్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపల్లి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి,కొరటాల శివ రామకృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ జడ్పీ చైర్పర్సన్ తుల ఉమ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కళ్లెం వాసుదేవ రెడ్డి, బత్తుల లక్ష్మీనారాయణ, సిరిసిల్ల జిల్లా కిసాన్మోర్చా అధ్యక్షులు కోలా కృష్ణ స్వామి, జగిత్యాల కిసాన్మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, మాడుగుల ప్రవీణ్, కటకం లోకేష్, బొంతల కళ్యాణ్, మోతె గంగారెడ్డి, మద్దురి సమ్మిరెడ్డి, ఊరడి శివారెడ్డి, ఎర్రబెల్లి సంపత్ రావు, చొప్పరి జయశ్రీ, దూలం కళ్యాణ్, పెద్దపల్లి జితేందర్, కచ్చు రవి, బండ రమణారెడ్డి, రావుల కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎస్ ఐ రాంబాబుకి కళాకారులచే సన్మానము




**నాగార్జునసాగర్, ఏప్రిల్ 8( అక్షర వెలుగు):** నాగార్జునసాగర్ పట్టణ ఎస్ఐ రాంబాబు కి స్థానిక కళాకారులు, స్థానిక శ్రీ విఘ్నేశ్వర ఆర్కెస్ట్రా వ్యవస్థాపకులు దండు నాగేశ్వర రావు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక స్టేషన్ కార్యాలయంలో ఎస్సై కి ఘనంగా సన్మానం చేసినట్లు నాగేశ్వరరావు తెలిపారు ఈ కార్యక్రమంలో శ్రీవిఘ్నేశ్వర ఆర్కెస్ట్రా బృందం బాలకృష్ణ చందు, రామదాసు తదితరులు పాల్గొన్నారు

## రిసెప్షన్ అధికారులు చురుకైన పాత్ర పోషించాలి

### అడిషనల్ డిసిపి జి చంద్రమోహన్



**కరీంనగర్, ఏప్రిల్ 7 (అక్షర వెలుగు):** పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులను సంబంధిత ఎస్ హెచ్ఓ ల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరింపచేయడంలో పోలీస్ స్టేషన్లకు చెందిన రిసెప్షన్ అధికారులు చురుకైన పాత్ర పోషించాలని అడిషనల్ డిసిపి(పరిపాలన) జి చంద్రమోహన్ అన్నారు. వివిధ రకాల సమస్యల పరిష్కారం కోరుతూ పోలీస్ స్టేషన్లకు వచ్చే వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు మర్యాదనిచ్చి వారి సమస్యలను ఓపికగా వినాలని చెప్పారు. కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలో శుక్రవారం పోలీస్ స్టేషన్ కు చెందిన రిసెప్షన్ అధికారులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ డిసిపి (పరిపాలన) జి చంద్రమోహన్ మాట్లాడుతూ ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన రెండు ధృవీకరణలను జతచేసి సిసిటీఎన్ ఎస్ లో అప్లోడ్ చేయాలన్నారు. టెక్నాలజీ వినియోగాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రిసెప్షన్ అధికారుల చురుకైన పాత్ర నిర్వహణ ద్వారా పోలీస్ ప్రతిష్ట మరింత పెంపొందుతుందని పేర్కొన్నారు. ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించిన వివరాలను ఏరోజుకారోజు ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ప్రతి విభాగం పనితీరును రాష్ట్ర స్థాయి అధికారులు పరిశీలిస్తున్నారనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు. ఎలాంటి సందేహాలున్నా సంబంధిత నిపుణులను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఇన్స్పెక్టర్ విజ్ఞాన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొందిన మోహన్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8(అక్షర వెలుగు):** మణుగూరు మండలం పోలీస్ స్టేషన్ లో గత కొన్ని సంవత్సరాలుగా నీతి నిజాయితీతో పని చేస్తున్న కానిస్టేబుల్ మోహన్ పని విధానాన్ని గుర్తించి ఉన్నత అధికారులు హెడ్ కానిస్టేబుల్ ప్రమోషన్ అందజేశారు.హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొందిన మోహన్ కు మణుగూరు ఏ ఎస్పి శబరీష్ గౌరవపూర్వకంగా సంబంధిత అధికార బ్యాడ్జి ని అందజేశారు. అనంతరం మణుగూరు పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న గౌరవ ప్రదమైన ఉన్నత పదవిని పొందిన మోహన్ కు మణుగూరు సీఐ ముత్యం రమేష్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## ఆకస్మికంగా మృతి చెందిన ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ బుర్రా శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలి

### ఐ ఏఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. మధుసూదన్ రెడ్డి



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8(అక్షర వెలుగు):** గురువారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందిన ప్రైవేటు సెక్యూరిటీ గార్డ్ బుర్ర శ్రీనివాస్ కుటుంబాన్ని ఆదుకోవాలని ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ మధుసూదన్ రెడ్డి సింగరేణి యాజమాన్యం ని డిమాండ్ చేశారు. శుక్రవారం మణుగూరు పీవీ కాలనీలోని బుర్ర శ్రీనివాస్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పనిచేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ విభాగంలో గత 15 సంవత్సరాలుగా సెక్యూరిటీ గార్డ్ గా విధులు నిర్వహిస్తున్న బుర్ర శ్రీనివాస్ గురువారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందాడని,ఓసి 2 గేట్ లో రెండో షిఫ్ట్ విధులకు హాజరై రెండు గంటల అనంతరం ఎండ ఎక్కువగా ఉండటంతో ఒంట్లో నలతగా ఉందని సెక్యూరిటీ పర్యవేక్షకుల అనుమతి తీసుకొని ఇంటికి వెళ్లి కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్న తర్వాత ఆరోగ్యం కుదుట పడకపోవడంతో సింగరేణి ఏరియా హాస్పిటల్ కు చేరే లోగానే ఆకస్మికంగా మృతి చెందాడని తెలిపారు. ఆయనకు ఎలాంటి బీమా పథకాలు కూడా లేవని ఆయన సేవలను గుర్తించి మానవతా దృక్పథంతో శ్రీనివాస్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించే విధంగా యాజమాన్య తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. గతంలో కూడా కాంట్రాక్ట్ కార్మికుడు సొడే చుక్కయ్య, స్థానికుడు గండికోట ముత్యాలు విషయంలో కూడా సింగరేణి యజమాన్యం ప్రత్యేక కేసుగా పరిగణించి వారిని ఆదుకున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి ఎండీ గౌస్, సంజీవరెడ్డి, ప్రవీణ్, శంకర్ బాబు, శ్రీనివాస్, యాకూబ్ పాషా, రవి, శేఖర్ ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమం

### కేంద్ర ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలి



**నాగార్జునసాగర్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరికి నిరసనగా నందికొండ టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు మరియు టిఆర్ఎస్ నాయకులు ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో పండించిన ప్రతి ధాన్యం గింజలను కేంద్ర ప్రభుత్వం బేషరతుగా కొనుగోలు చేయాలని నిరసన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్లా రామకృష్ణ, రమేష్ జి, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షుడు రమావత్ మోహన్ నాయక్, రాంబాబు, నకిరేకంటి సైదులు, మసీదు రాము, చాంద్ పాషా, అంజి మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఐకమత్యమే మహా బలం

### రానున్నది వేసవి కాలం రానే వచ్చేసింది
### గ్రామీణ వైద్యులు తగు జాగ్రత్తలతో సేవలు అందించండి
### ఆర్.ఎం.పి. పి.ఎం.పి లను ప్రభుత్వం గుర్తించాలి



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** గ్రామీణ ఆర్.ఎం.పి, పి.ఎం.పి వైద్యులు ఐకమత్యంతో ముందుకు వెళ్తూ వైద్య వృత్తిని గ్రామీణ ప్రజలకు సేవలందించాలని తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం జిల్లా పరిశీలకులు డాక్టర్ శ్రీరామ్ ప్రభుదాస్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం లోని గుట్ట మల్లారం రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గ్రామీణ వైద్యుల సహాయక సంఘం అత్యవసర సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు బీ..వెంకటేశ్వర రావు ఆదేశానుసారం విచ్చేసిన జిల్లా పరిశీలకులు డాక్టర్ శ్రీ రామ్, ప్రభుదాస్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం ఆర్.ఎం.పి. పి.ఎం.పి వైద్యులు ఐకమత్యంతో ముందుకు వెళుతూ గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరుతూ అలాగే వ్యక్తిగత సమస్యలు ఆరోగ్య సమస్యలుఏవి ఉన్నా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. తెలంగాణ గ్రామీణ వైద్యుల సహాయక సంఘం మణుగూరు మండల నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా తోకల వెంకటేశ్వరరావు,దాసరి పార్వతి ని సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షులుగా ముద్రగడ వెంకటేశ్వరరావు, కోశాధికారిగా తుంగల రవి, సహాయ కార్యదర్శి లుగా ఆర్ నర్సయ్య, గన్నవరపు దేవదాసు,పొందూరు సత్యనారాయణ,శ్రీరామ్ కళ్యాణ్, ఎస్కె సిద్ధా, వనమా వెంకటేశ్వరరావు లుగా ప్రచారం కార్యదర్శులుగా కమల చారి,రాచమల్ల ప్రసాద్, బిక్షపతి ,ఎం డి ముస్తఫా. కమిటీ సభ్యులుగా రమాదేవ, మంగ అపర్ణ, చిన్నం గాంధీ,చిట్టి బాబు , రమణ లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైద్యుల సహాయక సంఘం కార్యవర్గ సభ్యులు పలాది మహేష్, హెచ్ సరోజ, దేవదాస్ర,రమేష్, క్షమయ్య,ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ ఉపాధి హామీ చట్టానికి విరుద్ధం

### సర్క్యులర్ నెం 333 ని రద్దు చెయ్యాలి



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బూర్గంపాడు మండలం కమిటీ డిమాండ్. ఉపాధి పని ప్రాంతాన్ని సందర్శించిన జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి కార్మికులు క్రాస్ రోడ్డు నుండి మణుగూరు పోయే రోడ్డు అటవి ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధి కార్మికుల ఆ ప్రాంతాన్ని సందర్శించిన బత్తుల ట్రాన్సఫరెన్సీ , ఎకౌంటు బులిటీ పేరుతో కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు తెచ్చిన నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టమ్ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి ఉరితాడుగా మారే ప్రమాదం ఉందని ఈ సర్క్యులర్ పేదలకు మెరుగైన పని కల్పన కంటే కార్పొరేట్ కంపెనీల సెల్ ఫోన్లు, సిమ్ కార్డులు గ్రామీణ ప్రాంతాలకు ప్రమోట్ చేసే చర్యలాగ ఉంది. దీని అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన సర్క్యులర్ నెం 333 ని తక్షణమే రద్దు చెయ్యాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ డిమాండ్ చేస్తున్నదని అన్నారు. ఆదివాసీ ఏజెన్సీ ప్రాంత గిరిజనులతో పాటు వెనుకబడిన ప్రాంతాల్లో ఉన్న పేదలను పనికి దూరం చెయ్యడమే అవుతుంది. ప్రతి మెట్ రోజూ 20 కూలీల ఫోటోలు అప్ లోడ్ చెయ్యడం, ప్రతి గ్రూప్ లో 50శాతం మహిళలు తప్పని సరిగా ఉండాలి అనటం మెట్లకు పని భారం పెరిగే ప్రమాదం ఉంది. ఫోన్లు లేనివారు, రీఛార్జీ చేసుకో లేనివారు అనివార్యంగా చట్టం ద్వారా పొందే పని హక్కును కోల్పోతారు. ఈ నిర్ణయం పేదలకు పని కల్పన కంటే కార్పొరేట్ బహుళజాతి కంపెనీల సెల్ ఫోన్స్ ,సిమ్ కార్డుల ప్రమోట్ పైనే కేంద్ర ప్రభుత్వం కేంద్రీకరణ చేసిన్నట్లు కనిపిస్తుంది. అని అన్నారు ఈ కార్యక్రమంలో గుంటక కృష్ణ. నాగేశ్వరావు .సోమ్ నారాయణరెడ్డి, గురువారెడ్డి, పా యం రాజు, ఉసుల నరేష్, సాయం శారద, వాసం రాణి, మంగమ్మ, ఇంద్ర, భూదేవి శ్రీను, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో యువత ముందుండాలి.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మర్రి నిరంజన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోనీ మర్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఎం ఎన్ ఆర్ ఐ పి ఎల్ -2 ఇబ్రహీంపట్నం నియోజకవర్గ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ మూడవ రౌండు మొదటి మ్యాచ్ జే ఎన్ ఐ టి గ్రౌండ్ ఇబ్రహీంపట్నం వర్సెస్ బోడకొండ హెూరాహెూరీగా జరిగిన పోరులో బోడకొండ విజయం సాధించింది. జట్టు విజయంలో కీలక పాత్ర అ వహించిన హరి నాయక్ కు ఆంటీ అతిగా విచ్చేసిన ఎం ఎన్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి మరియు శేఖర్ గౌడ్ మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డులు, నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఆర్ యువసేన ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగారెడ్డి, మరి రామ్ రెడ్డి, రజినీకాంత్, పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డి, మనోజ్ రెడ్డి మరియు ఆర్గనైజర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రము వెంటనే ధాన్యము కొనుగోలు చెయ్యాలి

### ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** కేంద్రం వెంటనే తెలంగాణ రాష్ట్రం లోని రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తు ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు అల్వాల్ వెంకట్ రెడ్డి ప్రదాన కార్యదర్శి వేణుగోపాల్ రావు అధ్వర్యంలో పట్టణం లో బారి ర్యాలి నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమైన ర్యాలి శేరిగుడ ఇబ్రహీంపట్నం లోని పాతబస్ స్టాండ్,మంచాల రోడ్, సాగర్ రొడ్ నుండి ఖానాపూర్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక శాసనసభ్యులు జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి కొంత దూరము బైక్ పై పాల్గొని నిరసన తెల్పరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పట్ల రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం కక్ష్య పూర్వకంగా వ్యవరిస్తున్నద ని కేంద్రం తన వైకరి మార్చుకొవాలని హెచ్చరించారు. లేని ఎడల తెలంగాణ ప్రజల అగ్రహానికి బిజేపి ప్రభుత్వము గురికావల్సి వస్తుదని ఆయన తెలపారు..ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా తెరాస కార్యకర్తల నినాదాలతో పట్టణ విదులు హెూరెత్తయి.ఈ కార్యక్రమం లొ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ఆకుల యదగిరి, కౌన్సిలర్లు నిళ్ల బాను, జర్కొని బాల్ రాజ్, జగన్ భర్తకి తెరాస నాయకులు మొహన్ రెడ్డి, అంజిరెడ్డి, కప్పరి చందు, శబ్బిర్, రవి,కంచకట్ల బాస్కర్ శంకర్, ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నల్లజెండాల నిరసన



**కరీంనగర్, ఏప్రిల్ 7 (అక్షర వెలుగు):** రాష్ట్రంలోని రైతుల పక్షాన అండగా నిలవాలని కేంద్రం అవలంబిస్తున్న నిర్ణయాలను నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా నల్ల జెండాలను ఎగురవేయాలని కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నల్ల జెండాలు ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ ఇంట్లో వాడలో నల్ల జెండాలు ఎగర వేసి నిరసన వ్యక్తం చేశారు.

### రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
## ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే రేగా



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** శుక్రవారం పినపాక మండలం ఏడుళ్ల బయ్యారం గ్రామపంచాయతీ పరిధిలోని గాండ్ల బయ్యారం నికి చెందిన జక్కం ఝాన్సీ అనారోగ్యంతో బాధపడుతుండటంతో వారిని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని రేగా విష్ణు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10,000 వేల రూపాయల చెక్కును అందచేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పినపాక మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి, పినపాక మండల ఎంపిపి గుమ్మడి గాంధీ, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి ఉత్తమ సేవలకు గుర్తింపు



**కరీంనగర్, ఏప్రిల్ 7 (అక్షర వెలుగు):** కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కోవిడ్ సమయంలో గొప్పగా సేవలు చేసినందుకు కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి రాష్ట్రంలో ఉత్తమ సేవలకు గుర్తింపు పొంది నిన్న హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రి తరువాత మొదటి స్థానంలో కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి గౌరవం పొందింది కోవిడ్ సమయంలో సుమారు 60 వేలమంది పేషెంట్లకు సేవ చేయడమే కాకుండా 20 వేల మంది పేషెంట్లకు ఆస్పత్రిలో సేవలు చేసి కాపాడిన ఘనత కరీంనగర్ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి దక్కింది ఈగౌరవం దక్కడానికి కృషిచేసిన డిఎంహెచ్ఓ జువేరియా, ఉత్తమ సేవలు అందించి గుర్తింపు పొందిన సూపర్డెంట్ రత్నమాల, డాక్టర్లు, సిబ్బంది, నర్సులు, RTPCRల్యాబ్ టెక్నీషియన్స్, ఫార్మాసిస్ట్స్, గైనకాలజిస్ట్స్, డ్రైవర్స్, పిఆర్ఓలు, ఐసీయూ సిబ్బంది సుమారు 80 మందికి టిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, సుడా చైర్మన్ జీవి రామకృష్ణారావు ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సుడా సభ్యులు చిగిరి శోభ, ఉదారపు మారుతి, వొల్లాల శ్రీనివాస్, వంగర రవి, నేతి రవి వర్మ, బల్ల ఆంజనేయులు, యూసుఫ్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు శాతరాజు యాదగిరి, స్థానిక కార్పొరేటర్లు సారిల్ల ప్రసాద్, మెండి చంద్రశేఖర్ మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మదర్సాల ఆర్థిక తోడ్పాటుకై దాతలు సాయం అందించండి

### మజ్లిస్ ఉల్ ఉలేమా అధ్యక్షుడు ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ పిలుపు



**కరీంనగర్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** కరీంనగర్ పట్టణంలో ముస్లిం నిరుపేదలకు ఉచితంగా హాస్టల్ వసతి తో పాటు ఇస్లామిక్ విద్యను అందించే ఉద్దేశ్యంతో, సేవే లక్ష్యంగా స్థాపించ బడిన ఇస్లామిక్ మదర్సా లకు పవిత్ర రంజాన్ మాసంలో జకాత్..సద్ ఖాత్, అతీయాత్, ఫిత్రాల ద్వారా ఆర్థికంగా, విరాళాల రూపంలో సాయం అందించి పవిత్ర పుణ్య కార్యంలో బాగస్వామ్యులు కావాలని రేకుర్తి మదర్సా అరబియా హిఫ్జుల్ ఖురాన్ ప్రిన్సిపాల్ ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నగరంలో విజయవంతంగా ఇస్లామీయ ధార్మిక పండితుల పర్యవేక్షణలో మదర్సా లు నడుపబడుతున్నాయని, ఇప్పటి వరకు వందల సంఖ్యలో మదర్సా లలో ఇస్లామిక్ విద్యను చదివి హాఫీజే ఖురాన్ లుగా తీర్చిదిద్ది సమాజ సేవకు అందించడం జరిగిందన్నారు. మదర్సా లలో చదివే పేద పిల్లల కోసం ఉచిత విద్య, రుచికరమైన ఉచితభోజనం, వసతి కై, మదర్సా నిర్వహణ ఖర్చులు పూర్తిగా ముస్లిం దాతలు ఇచ్చే విరాళాలపైనే ఆధార పడి ఉంటుందని, దాన, ధర్మాలను ప్రతీక అయిన పవిత్ర రమాజన్ మాసంలో దాతలు బీద పిల్లల శ్రేయస్సు కోసం నడుపబడే మదర్సా లకు ఆర్థికంగా, విరాళాల రూపములో సాయం అందించి ఆదుకోవాలని కోరారు.

## రైతులు పండించిన యాసంగి ధాన్యం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలి

### మేయర్ సునిల్ రావు

- బీజేపి ప్రభుత్వం రైతాంగాన్ని నట్టేట ముంచే ప్రయత్నం చేస్తుంది
- వరి పంట వేయండి ధ్యానం కొనుగోలు చేస్తామని రైతులను మభ్యపెట్టిన బండి సంజయ్ మొకం చాటేశారు
- ముఖ్యమంత్రి కేసిఆర్ కు రైతుల నుండి వస్తున్న ఆధరణను తట్టుకోలేక ధాన్యం కొనమంటూ మోడి ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది
- కేంద్రం రైతుల పట్ల అవలంబిస్తున్న తీరుకు నిరసనగా భగత్ నగర్ క్యాంపు కార్యాలయంలో మేయర్ సునిల్ రావు నల్లా జెండాను ఎగరవేసి నిరసన వ్యక్తం



**కరీంనగర్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** వరి పంటలు వేయండి... ధాన్యం కొనుగోలు చేయిస్తామని ప్రగల్బాలు పలికి మొకం చాటేసిన బీజేపి నాయకులకు ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదని నగర మేయర్ యాదగిరి సునిల్ రావు అన్నారు. తెలంగాణ రైతులు, రైతు వ్యతిరేక చట్టాల పై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుకు నిరసనగా టీఆర్ఎస్ అధినేత కేసిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం రోజు కరీంనగర్ లోని భగత్ నగర్ లో మేయర్ సునిల్ రావు తన క్యాంపు కార్యాలయం పై నల్లా జెండాను ఎగరవేసి వినూత్న నిరసన వ్యక్తం చేశారు. రైతులు పండించిన యాసంగి ధాన్యం పంటను కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతును మోసం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం మెడలు వంచేదాక టీఆర్ఎస్ పార్టీ రైతు పక్షాణ పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ సంధర్భంగా మేయర్ సునిల్ రావు మాట్లాడుతూ... తెలంగాణలో వరి పంటలు వేయండి... ధాన్యంను కొనుగోలు చేయిస్తామని నమ్మించి మొకం చాటేసిన బీజేపి ఎంపి బండి సంజయ్ కి ప్రజా క్షేత్రంలో శిక్ష తప్పదన్నారు. రైతు పండించిన ప్రతి గింజను మోడి ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేదంటూ టీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో రైతుల పక్షాణ ఆంధోళనలు తప్పవని హెచ్చరించారు. రైతు ఎడ్చిన కేంద్ర ప్రభుత్వం ఎన్నటికీ బాగుపడదని... ప్రజా క్షేత్రంలో ప్రజలు బీజేపికి సరైన బుద్ధి చెబుతారని అన్నారు. మీరు ధాన్యం కొంటామని హామీ ఇచ్చేదాక రైతు పక్షాన నిలబడి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థినికి

### అభినందనలు తెలిపిన ఎంపీటీసీ భీమనపల్లి సైదులు



**మునుగోడు ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన సింగినేని బుచ్చి రాములు కుమార్తె సింగినేని పావని ఎంఎస్సీ మ్యాథమెటిక్స్ విభాగంలో ఉత్తమ మార్కులు సాధించి ఇటీవల బంగారు పతకం సాధించింది. తెలంగాణ రాష్ట్ర హెూం శాఖ మంత్రి మహమ్మద్ అలీ చేతుల మీదుగా బంగారు పతకం, ప్రశంసా పత్రాన్ని విద్యార్థిని పావని అందుకున్నది. ఈ సందర్భంగా కిష్టాపురం ఎంపీటీసీ భీమనపల్లి సైదులు మాట్లాడుతూ... మా గ్రామానికి చెందిన సింగినేని పావని బంగారు పతకం సాధించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం విద్యార్థిని పావనికి ఎంపిటిసి భీమనపల్లి సైదులు అభినందనలు తెలిపారు.

## నల్లజెండాలతో నిరసన

### తెలియజేసిన మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** తెలంగాణ రైతులు పండించిన యాసంగి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వమే కొనాలని మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు చౌటుప్పల్ మున్సిపల్ చైర్పర్సన్ వెన్రెడ్డి రాజు ఆద్వర్యంలో తంగడిపల్లి రోడ్డులో చిలువేరు శ్రీశైలం ఇంటిపై నల్ల జెండా ఎగరేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ జనరల్ సెక్రెటరీ కానుగుల వెంకటయ్య, ఉడుగు శ్రీనివాస్, కానుగుల శేకర్, వీరమల్ల యాదయ్య, జెరీగుల జ్ఞానేశ్వర్,చిలువేరు శ్రీశైలం, వీణ కళీల్, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

### చౌటుప్పల పట్టణ అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న


## మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** చౌటుప్పల్ పట్టణం మున్సిపల్ పరిధిలోని తంగడిపల్లి రోడ్డు పక్కన ఉన్న నాగుల గుంటని మినిట్యాంక్ బండ్గా తీర్చిదిద్దాలని, ప్రారంభ తలపెట్టిన పనులని మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కానుగుల వెంకటయ్య, జె.జె.ఆర్. ఫౌండేషన్ అధ్యక్షులు జ్ఞానేశ్వర్, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోతో భూ సమస్యలపై చర్చిస్తున్న సిపిఎం నాయకులు

### ఎం.వెంకటయ్య, కిసాన్ మోర్చా అధ్యక్షుడు సుభాష్ చందర్ రెడ్డి, రైతులు



**పరిగి, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** భూ సమస్యలు పరిష్కరించాలని పరిగి తాసిల్దార్ కార్యాలయం ముందు ఆందోళనకు ఉన్నత అధికారులు స్పందించారు. వికారాబాద్ ఆర్డిఓ పరిగి తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సీపిఎం నాయకులు ఎం వెంకటయ్య, కిసాన్ సెల్ అధ్యక్షులు సుభాష్ చందర్ రెడ్డి, రైతులను పిలిపించి నేరుగా రైతులతో ఆర్డిఓ భూ సమస్యలు అడిగి తెలుసుకొని, ధరణి పోర్టల్లో ఆప్షన్ ఉన్న భూ సమస్యలు రెండు మూడు రోజులలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఇతరా భూ సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురమ్మని ఆర్డిఓ నాయకులకు సూచించారు.

## డాక్టర్ అబ్దుల్ వసీంకు ఆత్మీయ సన్మానం




**కరీంనగర్, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** కరోనా మొదటి, రెండవ దశలో రోగుల పాలిట మహానుభావుడిలా..అలుపెరుగని సేవలందించిన కరోనా స్పెషల్ డాక్టర్ అబ్దుల్ వసీంను టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆత్మీయంగా సన్మానించారు. ఈ సందర్భంగా జీవి రామకృష్ణ రావు మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ వసీం ఆత్మీయతకు, మంచితనానికి మారుపేరుగా, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కరోనా ఆపత్కాలంలో వెరవకుండా విశేషమైన సేవలను అందించారని, డాక్టర్ అబ్దుల్ వసీం సేవలు మరువలేనివన్నారు. ప్రభుత్వం ఇటువంటి నిబద్ధత కలిగిన వైద్యులను ఎప్పుడూ గౌరవిస్తుందన్నారు.

## వడ్లుకొనే దాకా కొట్లాడుతాం

### మణుగూరు లో నల్ల జెండాల తో భారీ ఎత్తున బైక్ ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే రేగా




**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** శుక్రవారం మణుగూరు పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు గారి ఆధ్వర్యంలో , సీఎం కేసీఆర్ గారు, మంత్రి కేటీఆర్ గారి పిలుపు మేరకు మణుగూరు పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల జెండాలతో భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల నిరసన సెగలు ఢిల్లీలోని కేంద్ర ప్రభుత్వానికి తగలాల అన్నారు, ధాన్యం కొనుగోలు చేసే వరకు సీఎం కేసీఆర్ గారి సారధ్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని రైతులు, టిఆర్ఎస్ నాయకుల ఇండ్లపై నల్ల జెండాలు ఎగరవేసి నిరసన తెలియజేయడం జరిగింది.రాష్ట్రంలో సాగుకు 24 గంటల ఉచితంగా విద్యుత్, ఎకరాకు 10 వేల రూపాయల చొప్పున రైతుబంధు, రైతు బీమా ఇస్తున్న రాష్ట్రం దేశంలోనే తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పోరాడి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ధాన్యం కొనుగోలు చేయిస్తామన్నారు. వంట గ్యాస్ ధరలు పెరగడంతో కట్టెల పొయ్యితో వంటలు చేసుకుంటున్నారని, పెట్రోల్, డీజిల్, ధరలు పెంచడంతో వాహనాలు నడవలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన ధ్వజ మెత్తారు. రైతులను రెచ్చగొడుతున్న బిజెపి నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు, రైతుల ఆందోళనలు చూసైనా కేంద్రం తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి ముందుచూపు లేని కారణంగా దేశంలోని రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయనిది రైతుల కోసం ఉద్యమ నాయకుడు సీఎం కేసీఆర్ గారు దీక్షకు దిగారు అన్నారు. ఈనెల 11వ తేదీన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు లు, టిఆర్ఎస్ నాయకులతో పెద్ద ఎత్తున ఢిల్లీలో నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండలం టిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాలు తీసిన పొద్దుటి కూలి

- కూలీలు ప్రయాణిస్తున్న ట్రాలీని ఢీకొట్టిన ఇసుక లారీ
- చెల్లాచెదురుగా మృతదేహాలు.. తెగిపడిన అవయవాలు
- ఇద్దరు మహిళలు అక్కడికక్కడే మృతి
- నలుగురి పరిస్థితి విషమం.. మరో పదిమందికి తీవ్రగాయాలు
- తెగిపడిన చేతులు.. రక్తపుమడుగులో మహిళలు... ఎంజీఎంకు తరలించిన పోలీసులు
- మృతులంతా శాయంపేట మండలం పత్తిపాక గ్రామవాసులు
- గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు...
- పరారీలో లారీ డ్రైవర్...






**గణపురం (శాయంపేట), ఏప్రిల్ 8 (అక్షర వెలుగు):** మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం. మందారిపేట వద్ద కూలీలతో వెళ్తున్న అశోక్ లేలాండ్ ట్రాలీ వాహనాన్ని ఇసుకలారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదం లో ట్రాలీలో ప్రయాణిస్తున్న ముగ్గురు మహిళలు అక్కడికక్కడే మృతిచెందగా ఒక్కరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించగా మరో పదిహేను మందికి తీవ్ర గాయాలయ్యాయి. వారిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. వివరాల్లోకి వెళితే... శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన 25 మంది మహిళా కూలీలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం మెదరమెట్ల గ్రామంలో మిర్చీ తోటలో పనికి వెళ్లేందుకు శుక్రవారం తెల్లవారుజామున సుమారు 5గంటల 50 నిమిషాల ప్రాంతంలో ట్రాలీ వాహనంలో పత్తిపాక గ్రామం నుంచి బయలుదేరారు. వారు ప్రయాణిస్తున్న ట్రాలీ మందారిపేట కస్తూర్బా పాఠశాల వద్దకు చేరుకోగానే ఎదురుగా వస్తున్న ఇసుక లారీ సైడ్ నుంచి తగిలి, ట్రాలీలో సైడ్కు నిలబడిన కూలీలందరినీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందగా డెడ్ కాగా, మరో 8 మందికి తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న శాయంపేట ఎస్ఐ వీరభద్రరావు, పరకాల ఏసీపీ శివరామయ్య ఘటనా స్థలానికి చేరుకుని గాయపడ్డ వారిని వరంగల్ ఎంజీఎంకు అదే ట్రాలీలో తరలించారు.

**తెల్లారిన బతుకులు..**

తెల్లవారుజామున 5:50 గంటలకు మాందారి పేట కస్తూర్బా గాంధీ హాస్టల్ ముందు ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. పరకాల వైపు వెళుతున్న ఆటో ట్రాలీ ని హన్మకొండ వైపు వెళు న్న లారీ వేగంగా ఢీకొనడంతో ట్రాలీలో




ప్రయాణిస్తున్న మహిళల చేతులు తెగిపోయి చిందరవందరగా పడి పోయాయి. ఏం జరిగిందో. తెలుసుకునే లోపే ఘోర రోడ్డు ప్రమాదం..... గుట్టల మధ్య హాహాకారాలు ఆర్తనాదాలు మహిళల ఏడుపులు పెడబొబ్బలతో ఆ ప్రాంతం దద్దరిల్లిపోయింది. కళ్ళు మూసి తెరిచే లోపే ప్రమాదానికి కారణమైన లారీ ఆగకుండా వెళ్ళిపోయింది. గ్రామాలలో చేసుకునేందుకు కూలీ పనులు లేక పొట్టకూటి కోసం పత్తిపాక గ్రామం నుండి మేదరమెట్ల గ్రామంలో మిరపకాయలు ఏరడానికి ప్రతిరోజు గ్రామం నుండి సుమారు రెండు వందల మంది కూలీలు వెళుతున్నారు. ప్రతి రోజులాగే పత్తిపాక గ్రామ బీసీ కాలనీకి చెందిన 30 మంది మహిళలు మిరపకాయలు ఏరడానికి ఆటో ట్రాలీ లో బయల్దేరారు. గ్రామం నుండి బయలు దేరిన కొద్దిసేపటికి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. అయితే రెక్కాడితేగాని డొక్కాడని నిరుపేద కూలిలు మరణించగా కొందరు తీవ్ర గాయాలపాలయ్యారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతులంతా ఒకే గ్రామానికి చెందినవారు కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **GPR PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
TITLE CODE.TELTEL02057, Cell:8464816456 Email: aksharavelugudaily@gmail.com, Website: www.aksharavelugu.com